



—'కిరణ్మయి

కూడా ప్రైవేట్ లేదు. వీళ్లేదో కుట్ర చేశారు. ఏదో పెద్ద ఎత్తు వేశారు. కాని అసావేరి అందం నన్ను వివశుణ్ణి చేస్తోంది. బిగువు నన్ను నిగ్రహాతూన్యుణ్ణి చేస్తోంది. ఆమె చెంపలు కాంతులీనుతున్నాయి. పెదాలు ఎర్రగా మెరుస్తున్నాయి. సన్నని నడుం ఎత్తయిన వక్షఃస్థలాన్ని మోయలేకపోతూంది. కళ్లు కిలిపిగా ఆహ్వానిస్తున్నాయి.

తూలుతూ లేచాను. అసావేరికి దగ్గరగా, ఇంకా దగ్గరగా వెళ్లాను. నీలం రంగు బల్బు వెలిగింది.

''అసావేరీ! ఈ రోజు నా కేం తప్పకు. నేను తప్పుచేస్తున్నానని తెలుసు. అందులో మీ ఇద్దరికీకూడా భాగం ఉంది'' అన్నాను.

అసావేరి నవ్వింది. అందులో మోసం ఉంది. సౌందర్యం ఉంది. మోహం ఉంది. మత్తు ఉంది.

''అసావేరి—ది మోస్ట్ గ్లామరస్ హీరోయిన్ ఆఫ్ తెలుగూ ఫీల్డ్'' అని చేతుల్లోకి తీసుకున్నాను.

* * *

మూర్తి ఎప్పుడూ ట్రాజిడీలే వ్రాస్తాడు. అతని కథ చదివి పత్రిక మూసివేసి అత న్నొక్కసారి గుర్తుకి తెచ్చుకున్నాను.

అతను నాకు జీవితంలో కాకపోయినా, సాహిత్యంలో గురువు. కాలేజీలో ఉన్నప్పుడు పిచ్చివేషాలు వేసేవాణ్ణి. అంటే నా భాషలో కథలూ కాకరకాయలూ విపరీతంగా చదివేవాణ్ణి. శ్రీశ్రీ 'మహాప్రస్థానం', ఆరుద్ర 'త్వమేవాహమ్', ఉమర్ ఖయ్యాం, గాలిబ్ల'రుబాయత్'లు చదివించిం దతను.

మల్లాది, కొడవటిగంటి, చలం, గోపీచంద్, రాచకొండ, బీనాదేవి, ఆదివిష్ణులను పరిచయం చేసిందతను.

అత నెవరితోనూ కలిసేవాడు కాదు. కాలేజీలోకూడా అతనికి నేను తప్ప మరో పక్షి స్నేహితుడుగా ఉన్నట్లు నే నెరగను. అతనితో స్నేహం చేయా లనుకుని ఎవరైనా దగ్గిరికి వచ్చినా దూరం చేసేవాడతను.

కాలేజీలో చదువు పక్కన పెట్టి కథలు వ్రాయటం మొదలుపెట్టిన మూర్తి సంవత్సరం తిరక్కుండా కథారచయితగా పేరుగాంచటం నాకు తెలుసు. అతని రచనల్లో కనపడే వాస్తవానికి ఆశ్చర్యపడేవాణ్ణి. కాలేజీ వార్షికోత్సవానికి అతను వ్రాసిన నాటకం మరిచిపోలేను. ఇంటి పరిస్థితులు అనుకూలంగా లేక చదువు మానేశాడనటం కంటే, కథలు మత్తుమంచి తేరుకుని పరీక్ష గట్టెక్కలేక, రోజులు గడిచే అవకాశం లేక, రిటైరయిన తండ్రి సంపాదన కొరవడి, కాలేజీకి సగంలో తిలోదకాలు ఇచ్చేశాడనాలి.

నాకు తెలుసు, మూర్తి రచయితగా జీవితంలో విజయాన్ని సాధించినా, జీవితంలో ఘోరపరాజయం తప్పదు.

నేను వ్రాయటం మానేశాను. రాత్రింబవళ్లు కష్టపడి చదివాను. ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకున్నాను. పెద్ద ఉద్యోగంసంపాదించాను. సెలవులకి ఇంటికి వెళ్లినప్పుడు మూర్తి ఆహ్వానంమీద చూసిన నాటకం గుర్తుకి వచ్చింది.

ఆనందరావు, అసావేరి స్మృతిలో కదలాడారు.

''సత్యం,

అసావేరీ, ఆనందరావు నన్నొక్కణ్ణి వదిలేసి చాలా ఘోరమైన పరిస్థితిలో వెళ్లిపోయారు. నే నెవరినీ నిందించను. నా దురదృష్టానికి ఇంకొకళ్లని తప్పు పట్టటంలో అర్థమేముంటుంది, చెప్పు? చితికిపోయింది బ్రతుకు. కాలిపోయింది చదువు. మళ్లీ చిన్న ఉద్యోగంలో చేరాను. ఎంతోకాలం అదికూడా ఉండదు. కొన్ని విలువల్ని ఆరాధించే బలహీనత నాకు ఉంది. ఆ వ్యక్తిత్వంలో చాలా త్యాగాలు చెయ్యవలసి వస్తూంది. నాకింకా జీవితంమీద ఆశ ఉంది. ఇంకా బ్రతుకుతున్నాను. తిరిగి కనిపిస్తాను—ఎక్కడో, ఎప్పుడో, ఏ పరిస్థితుల్లో కనిపిస్తానో చెప్పలేను. మిగిలిన ఒక్క స్నేహితుడివి నువే. నీకు వ్రాస్తే గుండెల్లో బరువు కొంచెం తగ్గుతుందేమో! క్షమించు. నీ మనసు చికాకుపరిచి ఉంటాను.

మంచి ఉద్యోగం దొరికిందని వ్రాశావు—చాలా సంతోషం.

ఉంటాను.

నీ...

మూర్తి.''

అది చాలా రోజుల కిందట మూర్తి వ్రాసిన ఉత్తరం.

అదీ ఆ రోజు రాత్రి అసావేరితో గడిపిన నెల్లాళ్ల తరవాత ...ఆ నెల రోజులూ ఆనందరావూ, అసావేరీ నా ఇంట్లోనే ఉన్నారు. బాంక్లో ఉన్న నాలుగు వేలూ ఖర్చయింది ఒక్క నెలలో.

ఆనందరావు పగలల్లా చాలా పనుల్లో కనిపించేవాడు కాదు. అసావేరి రాత్రంతా నా తోనే గడిపేది.

నెల గడిచేసరికి చెప్పా చెయ్యకుండా మాయమయ్యారు.

నెల రోజులు మత్తులో, మైకంలో గడిపిన స్మృతులు స్పష్టంగా గుర్తు లేవు.

వాళ్లిద్దరూ మద్రాసులో జంటగా కనిపించినట్లు ఓ మిత్రుడు వ్రాశాడు. నాకు తెలిసిన దంతే.

* * *

మూడు సంవత్సరాలు అమెరికాలో ఉన్నాను. యూరపంతా తిరిగాను. కంపెనీ తరఫున నాలుగు పెద్ద ఫర్మ్సులో 'అప్రెంటీస్ ట్రెయినింగ్' పూర్తయింది.

నేను విలాసాలకి వెళ్లలేదు. కంపెనీ ఇచ్చే డబ్బు సరిపోయేదికాదు.

'పార్ట్ టైమ్' చేశాను. ఒక నైట్ కాలేజీలో 'డిప్లమా'కూడా తీసుకున్నాను.

తిరిగి వచ్చిన తరవాత ఒక బంగళా, కారు ఇచ్చింది కంపెనీ. ఇంకో కారూ, అందమైన పెళ్లాం, ఆస్తితో పాటు పలుకుబడి గల పెళ్లాం తాలూకు తండ్రి ఉన్నారు నన్నింకా పెద్దవాడివి చేయటానికి.

నాకు మంచి భవిష్యత్తు ఉంది. 'స్టేటస్' ఉంది. 'రోటరీ క్లబ్' లో మెంబర్షిప్ ఉంది.

ఇదంతా 'ఫారిన్' మంచి వచ్చిన నెల తిరక్కుండా.

ఇప్పుడు నేను కొత్తమనిషిని. గట్టిగా కళ్లెగరేసి చూస్తే, నా కింద ఉద్యోగం చేస్తున్న ఇంకో ఇంజనీరు గడగడ లాడతాడు.

నా పక్కన నిలబడ్డ వ్యక్తికి మాటు తొడిగే అర్హత ఉండాలి. అందం లేకపోయినా అభిరుచి ఉండాలి. అవి నైట్ క్లబ్స్లోనూ, వైన్బాటిల్స్ లోనూ, ఎదుటి మనిషిని గుర్తించని నిర్లక్ష్యం లోనూ వ్యక్తం కావాలి.

ఆనందరావు ఫోన్ చేశాడు.

నేను తిరిగి వచ్చినట్లుగా అంత తొందరగా ఎలా తెలుసుకున్నాడనే ఆశ్చర్యం లేదు నాకు.

ఆ రోజు 'అబిడ్స్'లో 'అపాయింట్మెంట్' ఇచ్చినట్లుగా ఎదురయ్యాడు.

''పెద్దవాడివయ్యావు. నీ టైమ్ వృథా చేస్తున్నా ననుకోకు. రవీంద్ర భారతి'లో ఒక పెద్ద ప్రోగ్రాం ఉంది. చాలా సంగతులు మాట్లాడాలి. తప్పకుండా రా.''

కారు వేసుకుని సతీమణితో అడుగు పెట్టాను. మా కంపెనీ 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్'లో ఒకడైన రాజాగారు నా పక్కనే కూర్చున్నారు. నేను ఆ ఉద్యోగం సంపాదించటానికి, 'ఫారిన్' వెళ్లటానికి, నుడి తిరగటానికి ఆతనే దేవుడు. వారు మాటాడే ప్రతి మాటకీ, అర్థంలేని ప్రతి జోక్కీ అపరిమితంగా నవ్వి, శ్రీమతికి చెయ్యి గిల్లి నవ్విస్తున్నాను.

ఆనందరావు నన్ను పిలుస్తున్నట్లుగా ఎవరో వర్తమానం అందించారు.

గ్రీన్రూమ్కి వెళ్లాను.

''సత్యం! ఈ నాటకం మూర్తి వ్రాసింది. చాలా సంవత్సరాల తరవాత స్టేజి ఎక్కవలసి వస్తూంది. మూర్తి వ్రాయనినాటకంలోనేనునటించలేను. ఈ నాటకంతో మా సమాజానికి తెర పడింది. ఈ నాటకం స్టేజి చేసేలోగా మేం విడిపోవలసి వచ్చింది. అత నెక్కడ ఉన్నా, ఈ సంగతి వింటే సంతోషిస్తాడు. నేను చేయగలిగిన సహాయం ఇదొక్కటే'' అన్నాడు.

మూడు సంవత్సరాల లోనూ మూర్తి నాకు గుర్తు లేదు. నాకు ఇంకొకళ్ల



రామారావు దంపతులు పెట్టె బేడా రైల్లో సర్దారు. వీళ్లకు వీడ్కోలు ఇవ్వడానికి సుబ్బారావు వచ్చాడు. రామారావు, సుబ్బారావు ప్లాట్ఫారమ్ మీద నిలబడి పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు. అన్నట్టు రామారావు పేరుమోసిన డాక్టర్. అతను సుబ్బారావుతో — ''నువ్వు భోజనం చేస్తున్నప్పుడు కూరలలోనూ, చారులోనూ ఉండే కరివేపాకును పారేయకూడదు. అది తింటే చాలా బలం'' అని చెప్పాడు. సుబ్బారావు ఊకొట్టి ఊరుకున్నాడు. రామారావు వాళ్లావిడ రైల్లోనుంచి కేకేసింది — ''ఈ కిటికీ తలుపు పైకి రావడం లేదు. తీద్దురుగాని రండి'' అని. రామారావు లోపలికి వెళ్లి కిటికీ తలుపును పైకెత్తడానికి నానా యాతనా పడ్డాడు. కానీ రాలేదు. సుబ్బారావు ఈ అవస్థ చూసి ''నే తీస్తాను, ఉండు'' అని రామారావును పక్కకి లాగి, సెకనులో కిటికీ తలుపు పైకెత్తాడు. ''కరివేపాకు తిననా పారేయనా?'' అనడిగాడు సుబ్బారావు. రామారావు జవాబిచ్చే స్థితిలో లేడు.

గురించి ఆలోచించే వ్యవధి లేదు.

ఆనందరావు మూర్తిని గుర్తు చేశాడు. మనస్సులో అర్థంకాని దిగులు నిండుకుంది. కాలేజీరోజులూ, కథలూ, కలలూ, స్నేహం ఒక్క క్షణం కలిచివేశాయి.

చాలా సంవత్సరాల క్రిందటి వాడి ఉత్తరం నా కింకా జ్ఞాపకం ఉంది.—

"నా కింకా జీవితంమీద ఆశ ఉంది. ఇంకా బతుకుతున్నాను. తిరిగి కనిపిస్తాను. ఎప్పుడో, ఎక్కడో, ఏ పరిస్థితుల్లో ఎదురుపడతానో చెప్పలేను. మిగిలిన ఒక్క స్నేహితుడివి నువ్వే. నీకు వ్రాస్తే గుండెల్లో బరువు కొంచెం తగ్గుతుందేమో! క్షమించు!"

'క్షమించు, మూర్తీ' అనుకున్నాను.

కళ్ళు చెమర్చాయి. పిచ్చివాడు. ఎక్కడ బాధలు పడుతున్నాడో?

అసావేరికూడా నటిస్తోంది. మేకప్ చేసుకుంటూంది. పలకరించా లనిపించ లేదు.

తిరిగి వెనక్కి వచ్చి కుర్చీలో కూర్చున్నాను. రాజాగారు ఏదో 'జోక్' వేసి నా కేసి చూశారు. నేను నవ్వలేదు. శ్రీమతి తన చీర ఖరీదు ఇంకెవరితోనో చెపుతూంది.

తెర తొలగింది. నాటకం మొదలైంది.

ఒకటవ రంగం:

జీవితాన్ని తను నమ్మిన కొన్ని సత్యాలకీ, సిద్ధాంతాలకీ అనుగుణంగా మలుచుకొని, మానవుల్లో కమ్ముకున్న చీకట్లను, క్షణం క్షణం కలుషితమవుతున్న మానవతని, అరాజకాన్ని తన రచన ద్వారా రూపుమాపటానికీ, తన రచనా శక్తికి ఊపిరి పొయ్యటానికీ ఒక రచయిత సన్నద్ధుడౌతాడు.

రెండు:

అతని ప్రతిభ కొందరు వ్యక్తుల సహాయంతో రాణిస్తుంది. చీకట్లు చెల్లాచెదరు కాకపోయినా, ప్రజల్లో చైతన్యం కలుగుతుంది. ఆకాశంలో ఒక నక్షత్రం ప్రకాశిస్తుంది. కాని అతనిలోని ప్రతిభను స్వార్థం కోసం ఉపయోగించుకుంటున్న మనుషులు డబ్బు కోసం, పదవి కోసం, అవినీతి ముసుగులో వెలుగుతూన్న పేరు ప్రతిష్ఠల కోసం అతని ఆశల్ని మట్టం చేసి, అతన్ని తన దారిద్ర్యానికి, కష్టాలకి, నిరాశకి బలిచేసి పారిపోతారు.

మూడు:

చితికిన బట్టలతో, లక్ష్యం చావని మొండితనంతో, మిగిలిన బక్కతనంతో, చింపిరిజుత్తుతో అతను అకస్మాత్తుగా ప్రత్యక్షమవుతాడు.

ఆనందరావు నటిస్తున్నాడు. కాదు, పాత్రలో లీనమైపోయాడు.

కాని, అది ఆనందరావు కాదు. ఆనందరావులో దాగిన మూర్తి రూపం కాదు. మూర్తిని ఆ రూపంలో, ఆ పరిస్థితిలో ఊహించటానికి మిగిలిన మెత్తదనం అంగీకరించటం లేదు.

ఆడిటోరియమ్‌లోంచి బయటకు నడిచాను. నిశ్శబ్దంగా ఉన్న వాతావరణంలో ఒక్క ఆనందరావు గొంతుకే వినపడుతూంది. సిగరెట్ అంటించాను. మూర్తితో స్నేహం చేసిన కాలం చాలా స్వల్పం. కాని, మా మధ్య కుదిరిన ఆత్మీయత మరుగుపడలేనిది. మూర్తి కలలు చూశాను. మూర్తి వెలుగు చూశాను. మూర్తి కలలు శిథిలమవటం చూశాను. కాని మూర్తి చరమదశ చూడలేదు నేను.

అది నాలోని బలహీనత. కాదు, ఇంకా మనిషిగా జీవిస్తున్నానా? అని మనసు రెట్టించే ప్రశ్నకు ఓదార్పు.

ఆనందరావు నన్ను విడిచి పెట్టలేదు. గొంతులో బాధనంతా మేళవిస్తూ బిగ్గరగా 'మైక్'లో కేకలేస్తున్నాడు.

"మీరు అందని శిఖరాలకి ఎదిగిపోయి, నన్ను శిఖరాగ్రం నుంచి లోయల్లోకి విసిరేశారు. చాలు. మీరు మహానటులు. . . మీ నటన అపూర్వం, అద్భుతం. మీకు నేను కనపడను. కనపడినా సైడుకాల్వలో పడిన కుక్క మీద కనబరిచే సానుభూతి మీది. మీకు వెలుగు ఉంది. జీవితం ఉంది. నా లాంటి వెయ్యి తలల మీద నడుచుకు పోయే గొప్పతనం ఉంది. పొండి. . . నా శవంమీదుగా ఊరేగింపుగా నడిచి వెళ్లండి. కిరీటాలు ఎక్కడ జారిపోతాయో జాగ్రత్తగా చూసుకోండి. సింహాసనాన్ని అధిష్ఠించండి. సింహాసనం... సింహాసనం . . . శవసింహాసనం. . ."

అబద్ధం. . . పచ్చాబద్ధం! మూర్తి ఇలా అరవడు. వాడు గుండెల్లో బాధ దించేసినా నవ్వే మనిషి. అది నాకు తెలుసు. ఆనందరావుకి తెలియదు. ఆనందరావు నటనని మెచ్చుకుని చప్పట్లు కొడుతూన్న 'ఆడియన్స్'కి తెలియదు.

నాటకం అయిపోయింది. సతీమణిని వెంట బెట్టుకుని పార్కింగ్ దగ్గరికి వచ్చాను. జనం అసంఖ్యాకంగా ఉన్నారు.

నాటకం చూసిన మనుషులు కారు— ఆనంద్, అసావేరుల దగ్గరి నుంచి అమూల్యమైన 'ఆటోగ్రాఫ్'ల కోసం ఎగబడి వచ్చినవాళ్ళు. సినిమాతార అసావేరిని నగం నిద్రలో, వెలువడుతూన్న పత్రికల్లో రంగుల చిత్రాన్ని చేతిలోనూ, గుండెమీద ఉంచుకొని కలవరించిన కళాభిమానులు. హీరో ఆనంద్ దర్శనం కోసం అభిమాన సంఘాలు వెలకొల్పి, అతన్ని చూడటానికి తహతహలాడుతూన్న 'ఫ్యాన్లు'.

స్టేజి నటులు అంత త్వరగా సినిమా తార లవుతారని, అంత పెద్ద గ్రౌండ్ మందని వెంటేసుకు తిరుగుతారని నాకు తెలియదు. రాజాగారు 'డ్రైవ్' చేస్తున్నారు. పక్కన నేను, సతీమణి కూర్చున్నాం.

ముందు సినిమా అభినేత్రుల కారు అనబడే బ్రహ్మరథం. ఆ అరదాన్ని జనప్రవాహంలా చుట్టుముట్టిన అశేష ప్రజావాహిని.

ఇంతలో కారు కెదురుగా, ఆ మనిషి తూలుతూ వచ్చి పడిపోయాడు. కారు ఆగింది. జనం గుమిగూడారు. నేను దిగి ముందుకి వెళ్లాను. అతని గడ్డం మాసిపోయి ఉంది. అతని బట్టలు పీలికలయి పోయి ఉన్నాయి. అతనికి శరీరం అనబడే ఎముకలగూడు ఉంది. ముడతలుపడ్డ నుదుటి కింద లోతుక్కుపోయిన కళ్ళు ఉన్నాయి. అతన్ని శవంలా తయారుచేసిన మాయరోగం తాలూకు కళలు మొహంలో ఆవరించి మృత్యుచ్ఛాయలా పరుచుకున్నాయి.

అతని భవిష్యత్తూ, కలలూ, అనుభవాలూ, కష్టాలూ నిలిచేది ఇక కొన్ని గంటలు మాత్రమే!

అత నెవరో తెలిసింది ముగ్గురు వ్యక్తులకి మాత్రమే.

'అంబులెన్స్'లో కొట్టును చేర్చుతూంటే ఆనందరావు కేసి చూశాను. అతను తల దించుకుని ఉన్నాడు. అసావేరి కళ్లలో నీళ్లు గమనించాను.

ఆనందరావు దగ్గరగా వెళ్లి, "నాటకం చూశాడు, ఆనంద్. చాలా ప్రశాంతంగా ఉంది మొహం. నిన్ను అభినందించటానికి అవకాశం లేక




భగవానుకి ఓ శుభలేఖ వచ్చింది, ఓ స్నేహితుడి దగ్గరినుంచి. నా పెళ్లికి రాకపోయావా డొక్కచించుతా అని కూడా వ్రాశాడు పెళ్లికొడుకు. 'అన్నంత పనీ చేస్తాడు. పనిలో పడి వాడి పెళ్లి సంగతి మరిచిపోతానేమో? ఎలాగైనా జ్ఞాపకం పెట్టుకొని ఆ తారీఖున బయలుదేరాలి ... పెళ్లి ఇంకా పది రోజు లుంది. ఓ పని చేస్తే సరి అనుకొని భగవాను తమ టేబిలు ఎదురుగుండా గోడ మీద '15' అనే అంకె పెద్దగా పెన్సిల్‌తో వ్రాశాడు. 'హమ్మయ్య, ఇక ఛస్తే నేను మరిచిపోను. రోజూ ఈ టేబిలు దగ్గర కూర్చుంటా గదా? ఈ అంకె ఎదురుగుండా కనపడుతుంది. కాబట్టి 15 వ తారీఖున బయలుదేరి పెళ్లి కెళ్లొచ్చు' అనుకున్నాడు.

భగవాను రోజూ టేబిలు దగ్గర కూర్చుని వ్రాసుకుంటూ ఉన్నాడు. రోజూ '15' అంకె చూస్తూనే ఉన్నాడు. ఆలా నాలుగు రోజులు గడిచాయి. (శుభలేఖ ఎక్కడో పారేశాడు అప్పుడే.) అయిదో రోజున టేబిలు దగ్గర కూర్చోగానే మామూలుగా ఎదురుగుండా ఉన్న '15' అంకె కనిపించింది.

'ఏమిటీ '15' అంకె? తనే వ్రాసినట్టు జ్ఞాపకం. ఎందుకు వ్రాసినట్టు చెప్మా?' అని చాలాసేపు ఆలోచించాడు. కాని జ్ఞాపకం రాలేదు. అలా రోజులు గడిచి 15 వ తారీఖు వచ్చింది. భగవానుకి గోడమీద '15' అంకె కనపడింది మళ్లా. కాసేపు ఆలోచించాడు. వెంటనే మొహం ఎర్రబడింది. విసురుగా కుర్చీలోంచి లేచి, వరండాలో ఆడుకుంటున్న అయిదేళ్ల బాబ్జిగాడి వీపు మీద రెండు బాదులు బాది, "వెధవా, గోడ మీద పెన్సిలుతో గీయవద్దని ఎన్నిసార్లు చెప్పాను?" అన్నాడు. బాబ్జిగాడు బిత్తరపోయి ఏడుపు లంకించుకున్నాడు. బాబ్జితోపాటు ఆడుకుంటున్న పక్కింటి పిల్ల అది చూసి, "అయిందమ్మా పెళ్లి, అయిందమ్మా పెళ్లి" అంటూ గెంతులేసింది. అంతే, భగవాను గబగబా గదిలోకి ఉరికి సూటుకేసులో ఓ జత బట్టలు కుక్కేసుకుని స్టేషన్‌కి పరుగెత్తాడు.

పోయింది. అతని తరఫున నేను చెప్తున్నాను—హార్టీ కంగ్రాట్యులేషన్స్! — విషింగ్ యూ ఎ ప్రాస్పరస్ లైఫ్" అన్నాను.

నా గొంతుక గాద్గదికమైంది. అందులో కసికూడా ఉంది.

కార్లు కదిలాయి.

రాత్రి తిరిగి నేనూ, ఆనందరావూ, అసావేరీ ఒక దేవేంద్రభవనాన్ని తలదన్నే హొటల్‌లో ఒక గదిలో కూర్చున్నాం.

"చాలా విచారకరమైన రోజు. మనసులో 'క్రాంతి' నిండినప్పుడు — జోకొట్టేది ఇదొక్కటే" అని చెప్పి బాటిల్ తీశాడు.

అసావేరి సుప్రసిద్ధ సినిమానటి అయింది కాబట్టి, మేం ఒక గ్లాసు పూర్తిచేసేసరికి రెండోది ఖాళీచేసి పర్దుకుని కూర్చుంది.

ఆనందరావు మా ఇద్దరి కేసీ చూసి నవ్వి ఇంకో 'పెగ్' వేసుకున్నాడు. వాడి ప్రతి కదలికా చాలా నింపాదిగా, ప్లాను వేసుకుని, రిహార్సల్ చేసి నటించినట్లుగా ఉంది. గ్లాసు దించి నా కేసి తిరిగాడు.

"సత్యం! చాలా రోజుల తరవాత కలిశాం. చాలా చెప్పాలనుకుంటూనే, ఏం చెప్పటం కుదరలేదు ఇంతవరకూ. దానికి కారణం నాకు నిజం చెప్పటం అలవాటు లేకపోవటంవల్ల. అందుకని నేను ఎప్పుడూ అబద్ధాలని చెపుతానని మిమ్మల్ని నమ్మించటం నా కిష్టం లేదు. మూర్తి వెళ్లిపోయాడు. నేను కలలు కన్నట్లుగా హీరోనయ్యాను. అసావేరి 'సినిమాతార' అయింది. ఈ రోజు నాకు కొంచెం కష్టం కలిగిన మాట నిజం. మూర్తి పరిస్థితి చూశాక ఒక్క క్షణం నా మీద నాకే అసహ్యం కలిగిన మాట నిజం. మందులో ఉన్నప్పుడు నేను నిజం మాట్లాడతా నన్నది చాలా వరకూ నిజం" అని చెప్పి ఆగాడు.

నా కప్పటికే 'వైన్' నరాల్లోకి పాకి, పొపొమీదుమంచి గాల్లోకి తెచ్చి 'టికిల్' చేస్తూంది.

"ఉత్త తెలివితేటలూ, అవకాశాలూ మనిషికి జీవితాన్ని అందియ్యవు. వాటిని ఆసరా చేసుకుని, అంతరాత్మ లేదనుకుని, నీతిని పక్కగా తోసి, అడ్డదారులు తొక్కని ఏ దొంగవెధవా పెద్దవాడు కాలేదు. మూర్తిని నమ్ముకొని ఉంటే, ఇంకా నాటకాలు వేస్తూ, ఏ మూరు మూలో ఖురదలో కూరుకుపోయిన రత్నంలా మాసిపోయేది. అసావేరి. వాణ్ణి దగా చేశాను. అసావేరికి మత్తు జల్లాను. వాడి పిచ్చికవిత్వాన్ని, ప్రేమపూరితమైన మనస్సుని, ఆరాధించే అసావేరికి జుగుప్స కలిగేలా చేసి, అరచేతిలో స్వర్గం చూపాను. కాని అది నిజం చేశాను. నాటకంలో వచ్చిన 'కలెక్షన్' తో ఆ రోజు పారిపోయి వచ్చేశాను. ఆ రోజు వాడిని చితక తన్నారో, బట్టలు ఒలిపించి పనులు చేశారో నాకు అనవసరం. అసావేరికి అందం ఉంది. అది గాలంగా వేస్తేగాని నాకు గుర్తింపు రాదు. ప్రజ్ఞకీ, నీతికీ, వ్యక్తికీ విలువ ఇచ్చే లోకం కా దిది. అసావేరి 'హీరోయిన్' కాగలిగితే, 'హీరో' కావటానికి నాకు ఎంతో కాలం పట్టదు. పారిపోయి వచ్చిన నాకు నువ్వు మనసులో మెదిలావు. నిన్ను పట్టుకున్నాను. అసావేరిని నీ మీద ప్రయోగించాను. నీ డబ్బుతో నలుగురు పెద్ద వాళ్ల వెనకాల 'స్టైల్'గా తిరిగి, 'అసావేరి' అనే పంచవన్నెల చిలకని 'ఎర' వేశాను. ఇంకోడి మదువుతో 'మద్రాసు' చేరాను. అక్కడ మళ్లీ వేషాలు మార్చాను. మోసాలు చేశాను. కుక్కలా తిరిగాను. కుక్కల్లా తిప్పుకున్నాను. ఇప్పుడు 'అసావేరి'కి తిరుగులేని రేటు ఉంది. సినిమాల్లో తెరమీద అసావేరి హొయలుకి మురిసిపోయిన పిచ్చివెధవ ముండాకొడుకులకి ఒక్క రాత్రికి లక్ష రూపాయలు గడ్డిపరక కిందే లెఖ్ఖ." ఆనందరావు చెప్పటం ఆపాడు.

అసావేరి కళ్లు ఎర్రగా ఉన్నాయి. ఎర్రటి కళ్లలో దాక్కున్న చీకటినీ, విషాదాన్నీ చూడకుండా ఎలా ఉండగలను? వెళ్లటానికి లేచాను.

అసావేరి గుమ్మం దాకా దిగపెట్టింది. ఆనందు ఇంకా ఏదో వాగుతూనే ఉన్నాడు.

గుండెల్లో మంటగా ఉంది. మనసు బాధగా మూలుగుతూంది.

బాధలు పడలేక మూర్తి ప్రశాంతంగా పోయి ఉంటాడేమో!

నేను ఆనందరావులా నవ్వుని నటించ లేను.



"మనం అసలు స్ట్రైక్ చెయ్యకుండా ఉండవలసింది — ఇప్పుడు కాలేజికని చెప్పి సినిమాకి వెళ్లడానికి వీలులేకుండా ఉంది!"

మూర్తిలా స్వచ్ఛంగా నవ్వలేను.

"గుడ్‌బై" అన్నాను.

అసావేరి చెయ్యి ఊపింది.

వెనక్కి తిరిగాను.

అసావేరి చూస్తూనే ఉంది.

ఆమె పతనానికి దారితీసిన మొదటి మెట్టుని నేను.

వెనక్కి వచ్చాను.

"ది మోస్ట్ గ్లామరస్ హీరోయిన్ ఆఫ్ తెలుగూ ఫీల్డ్" అన్నాను.

అసావేరి కళ్లలో నీళ్లు నిలిచాయి.

ఆమె చెయ్యి పట్టుకున్నాను. బంగారంలా మిలమిలా మెరుస్తూంది.

ఆ సున్నితమైన చెయ్యి కుమారమైన శరీరం మీదుగా నడిచి ఎన్ని కిరీటాలు వెళ్లిపోయి ఉంటాయి?

అధికారంలో, మదంతో, ఐశ్వర్యంతో ఎన్ని కరకు హృదయాలు అడుకుని ఉంటాయి?

"నన్ను క్షమిస్తావా, అసావేరి?" అన్నాను.


ఆమె చేతిని ముద్దు పెట్టుకున్ని, చకచకా మెట్లు దిగి వచ్చేశాను.

కారెక్కి స్టార్ట్ చేసి బాల్కనీ మీదికి చూశాను. అసావేరి ఇంకా నిలబడే ఉంది.

కారు ముందుకి నడిచింది. రియర్ వ్యూమిర్రర్‌లో మూర్తి రూపం కనిపించింది.

రాత్రి ఒక పీడకల. ఆనందు కిరీటంలో తురాయి ఊగుతూంది. అది అసావేరి. ఆనందు కూర్చున్నది. రత్నఖచిత సింహాసనంమీదా? కాదు, మూర్తి శరీరంమీద. నేను. . . నే నెక్కడా పరిసరాల్లో కనిపించలేదు. విస్తుపోతూండగా తెలిసింది.

నేను డైరెక్టర్ని. [illegible] కంపెనీ మానేజింగ్ డైరెక్టర్ని కాదు, సినిమా డైరెక్టర్ని. అది 'షూటింగ్, రియల్లీ సిల్లీ! ★



"ఏటి — ఇంకా పాసి వస్తేయడాని కెల్లలేదేం?"

"అయ్యగోరు ఆదివారం ఇంటికాడుంటారు, నువ్వు రానక్కర్లే అన్నారు మావాఁ, అమ్మగోరు!"